
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
aashithanews | akshithatelugudaily
ఆదివారం, నవంబర్ 16, 2025 | సంపుటి : 15 సంచిక : 365 | పేజీలు : 8+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్






# పెట్టుబడులకు విన్‌గ్రూప్ రెడీ

### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విన్‌గ్రూప్ ఆసియా సీఈవో

### తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** విన్‌గ్రూప్ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులపె ఆసక్తి కనబర్చారు. శుక్రవారం న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విన్‌గ్రూప్ కంపెనీ ఆసియా సీఈఓ ఫామ్ సాన్ చౌ కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో కీలక ప్రాజెక్టులను నెలకొల్పేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) తయారీ యూనిట్లు, బ్యాటరీ స్టోరేజ్ యూనిట్లను స్థాపించేందుకు విన్‌గ్రూప్ ఆసక్తి ప్రదర్శించింది. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి అవకాశాలను పరిశీలిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను విన్‌గ్రూప్ ఆసియా సీఈఓ ఫామ్ సాన్ చౌ సీఎంతో మిగతా 2లో..

# విశ్వవ్యాప్తంగా 'తెలంగాణ బ్రాండ్'

### దేశ 'ఏరో ఇంజన్ రాజధాని'గా తెలంగాణ

### 2030 నాటికి తీర్చిదిద్దేలా కాంప్రిహెన్సివ్ రోడ్డు మ్యాప్

### 'ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** 2030 నాటికి తెలంగాణను దేశ "ఏరో ఇంజిన్ రాజధాని"గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం ప్రపంచంతో పోటీపడేలా దిగ్గజ పరిశ్రమలు, ప్రముఖ విద్యాసంస్థల భాగస్వామ్యంతో "ఏరోస్పేస్, డిఫెన్స్ ఎకోసిస్టమ్"ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్ ను రూపొందిస్తున్నామన్నారు. 'ఎండ్ టూ ఎండ్ ఎకోసిస్టం' కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వేసిన పునాదులే ప్రస్తుతం తెలంగాణను దేశ స్ట్రాటెజిక్ డిఫెన్స్ హబ్ గా మార్చాయని వివరించారు. కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్ మెంట్ మిగతా 2లో..

# ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

### పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం

### మొత్తం 9మంది మృత్యువాత



**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :** జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మండుగురు మృతి చెందగా 27 మందికి మిగతా 2లో..



# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

### బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి

### మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

02

# ప్రతిష్టాత్మకంగా ఐఐటీఎఫ్



### 44వ ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ 2025లో తెలంగాణ పెవీలియన్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** ప్రతిష్ఠాత్మక ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ (ఐఐటీఎఫ్) న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో శుక్రవారం నాడు మొదలయింది. ఈ ఫెయిర్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన పవిలియన్ ఏర్పాటు చేశారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా.శశాంక్ గోయెల్ నేడు తెలంగాణ పవిలియన్ ను ప్రారంభించారు. ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ 2025లో.. రాష్ట్ర పరిశ్రమలు,ఎగుమతుల ప్రోత్సాహక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని.. నల్గొండ, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, జోగులాంబ గద్వాల, రంగారెడ్డి, జనగామ, వరంగల్ అర్బన్, నారాయణపేట్ జిల్లాలకు చెందిన స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. చేతి వృత్తులకు సంబంధించిన వస్తువులు, చేనేత వస్త్రాలు మిగతా 2లో..

# లంచం వద్దు.. సేవే లక్ష్యం

### చేయి చేయి కలుపుతాం

### అవినీతిని అరికడతాం

### హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బంది ప్రతిన

### మానవహారం, పాదయాత్ర





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణా ప్రభుత్వ జీరో టాలెరెన్స్ విధానానికి అనుగుణంగా విధులను నిర్వహించాలన్న సంకల్పంతో హౌసింగ్ కార్పొరేషన్ లో పలు వినూత్నమైన కార్యక్రమాలను చేపట్టారు. అవినీతి,లంచం అనేవి లేకుండా పూర్తి పారదర్శకంగా గృహ నిర్మాణ పథకాల లబ్ధి చేకూరుంతుందనే అంశంపై ప్రజలకు కూడా అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో హైదరాబాద్ లోని కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శనివారం నాడు సంస్థ మేనేజింగ్ డైరక్టర్ విపి గౌతం నేతృత్వంలో దీనికి అనుగుణంగా ప్రతిజ్ఞ మిగతా 2లో..



### రాహుల్ గాంధీని కలిసిన

# సీఎం రేవంత్ రెడ్డి బృందం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీని కలిసి జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే నవీన్ ?యాదవ్? రాహుల్? గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్? యాదవ్?కు రాహుల్? గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్?, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్?? తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.




# నీలి విప్లవంలా మత్స్య సంపద

### చెరువుల్లో నాణ్యమైన చేప పిల్లల పంపిణీ

### 26 వేల చెరువుల్లో 84 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలు

### హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువులో రూ. 5.17 లక్షలతో 3 లక్షల చేప పిల్లల విడుదల

### హుస్నాబాద్ టూరిజంగా అభివృద్ధి

### మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి





**హుస్నాబాద్, అక్షిత ప్రతినిధి :** హుస్నాబాద్‌లో మత్స్య సంపద మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ మిగతా 2లో..



### ఐరాసాలో సంస్కరణలు

# చేయాలి

### మరింత పారదర్శకంగా పని చేయాలి

### ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్

### ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి

### 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు?

02

### బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా

# ప్రసిద్ధి


### బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు

### అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు

### కుల రాజకీయాలను తిరస్కరించారు

### సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

02



## ప్రతిష్టాత్మకంగా ఐఐటీఎఫ్

(మొదటిపేజీ తరువాయి)
గిరిజన ఆభరణాలు, చేతితో తయారు చేసిన గాజులు, హెర్బల్, మెడికల్ ఉత్పత్తులు, పోచంపల్లి వస్త్రాలు, ఫ్యూజన్ బ్యాగ్స్‌ను ఈ స్టాల్స్‌లో ప్రదర్శించారు. ఈసారి నిర్వహించిన ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో.. తెలంగాణ స్టాల్స్ ప్రత్యేక గుర్తింపు పొందాయి.

తాజా ట్రేడ్ ఫెయిర్‌లో పోచంపల్లికి చెందిన స్పెషల్ ఇక్కత్ చేనేత వస్త్రాలను ప్రదర్శనకు ఉంచారు. ముఖ్యంగా ఇక్కత్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్, వాస్‌కోట్స్, దుప్పట్టా, కాటన్ బెడ్‌షీట్స్, షర్టింగ్ ఫ్యాబ్రిక్స్ తదితర వైరెటీలను అందుబాటులో ఉంచారు. ఈ ట్రేడ్ ఫెయిర్ రెండు వారాలు కొనసాగనుంది. మన దేశ ఐక్యత, వైవిధ్యం, జాతీయ పురోగతిని సూచిస్తూ జరుపుకునే "ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్" అనే ఇతివృత్తాన్ని ఈ 44వ ఎడిషన్ హైలైట్ చేస్తుంది.

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

**బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు**

**అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు**

**కుల రాజకీయాలను తిరస్కరించారు**

**సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ**



నర్మదా, అక్షిత ప్రతినిధి :వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి–అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మొగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

## ఐరాసాలో సంస్కరణలు చేయాలి

**మరింత పారదర్శకంగా పని చేయాలి**

**ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్**

**ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి**

**15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు?**


**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హోదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్టే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

# పెట్టుబడులకు విన్‌గ్రూప్ రెడీ

(మొదటిపేజీ తరువాయి)
చర్చించారు.

ఫ్యూచర్ సిటీ ఏర్పాటు పట్ల ముఖ్యమంత్రి దార్శనికతను ఆయన అభినందించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో పెట్టుబడి పెట్టడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా డిసెంబర్ 8%-%9 తేదీలలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో పాల్గొనాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఫామ్ సాన్ చౌ తో పాటు విన్‌గ్రూప్ చైర్మన్ ఫామ్ నాట్ వూంగ్‌లను ఆహ్వానించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, సెక్రెటరీ కోఆర్డినేషన్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## విశ్వవ్యాప్తంగా 'తెలంగాణ బ్రాండ్'

(మొదటిపేజీ తరువాయి)
ఐఎస్ బీ, ముంజాల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ సంయుక్తాధ్వర్యంలో శనివారం గచ్చిబౌలి లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ)లో నిర్వహించిన 'ఎంపవరింగ్ ఆత్మనిర్భర్ భారత్: ఇండియాస్ ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం(కీ నోట్ అడ్రస్) చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఏఅండ్ డీ రంగంలో నమోదవుతున్న వేగవంతమైన వృద్ధిని మనకు అనుకూలంగా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాల వల్ల గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతుందని, ఈ తరుణంలో విశ్వసనీయమైన సరఫరాదారుల కోసం ప్రపంచం ముఖ్యంగా 'భారత్' లాంటి దేశాలవైపు చూస్తోందన్నారు. గతేడాది




దేశ రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రికార్డు స్థాయిలో రూ.1.5 లక్షల కోట్ల మార్కును దాటిందన్నారు. రక్షణ రంగ ఎగుమతుల్లో 12 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఈ రంగ పురోగతికి నిదర్శనమన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్య సాధనలో 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్' రంగం కీలక పాత్ర పోషించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కు పైగా 'ఏఅండ్ డీ' అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు, సుమారు 1500కు పైగా ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్' ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023-24లో రూ.15,900 కోట్లు కాగా 2024-25లో కేవలం మొదటి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆదిభట్లలో రూ.425 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన 'టాటా%-%సాఫ్రాన్' ఫెసిలిటీ ఇటీవల అందుబాటులోకి వచ్చిందన్నారు. త్వరలోనే రూ.800 కోట్లతో జేఎస్ డబ్ల్యూ డిఫెన్స్ 'యూఏవీ మాన్యూఫ్యాక్చరింగ్ యూనిట్', రూ.500 కోట్లతో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ డిఫెన్స్ ఫెసిలిటీ కూడా వస్తాయన్నారు. ఈ తరహాలోనే పెట్టుబడులు పెట్టేందుకు మరికొన్ని దిగ్గజ సంస్థలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో హీరో ఎంటర్ ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ కాంత్ ముంజాల్, ఐఎస్ బీ డీన్ ప్రొఫెసర్ పి.మదన్, ప్రొఫెసర్ చందన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## లంచం వద్దు.. సేవే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)
చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలనుంచి వచ్చిన ప్రాజెక్టు డైరక్టర్లు, మేనేజర్లు అసిస్టెంట్ మేనేజర్లు తదితర స్థాయిల్లోని అధికారులతో పాటు, ప్రధాన కార్యాలయంలోని ఉన్నతాధికారులు, సిబ్బంది అందరూ కలిసి శనివారం సాయంత్రం అవినీతికి వ్యతిరేకంగా హైదరబాద్ లిబర్టీ సమీపంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినీతికి వ్యతిరేకంగా చేపడుతున్న కాల్ సెంటర్, హెల్ప్ డెస్క్ తదితర వివరాలతో కూడిన కార్యక్రమాల పోస్టర్లను ఆవిష్కరించారు.
రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్ల ఆధ్వర్యంలో కూడా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.
ఈ పాదయాత్ర, మానవహారం కార్యక్రమంలో కార్పొరేషన్ ఉన్నతాధికారులు ఈశ్వరయ్య, చైతన్య కుమార్, భాస్కర రెడ్డి, విజయకుమార్, మమత, శ్రీమత శ్రీదేవి తదితరులతో పాటు అనేక మంది పాల్గొన్నారు.




**లంచం వద్దు...సేవే లక్ష్యం**

'లంచం వద్దు, సేవే లక్ష్యం' అని, 'నిజాయితీ మా విలువ-అవినీతి మా శత్రువు' ' అవినీతికి నో బాధ్యతకు యస్ ' వంటి నినాదాలతో లంచాన్ని సహించవద్దంటూ ప్లకార్డులు పట్టుకుని హిమాయత్ నగర్ లోని ప్రధాన కార్యాలయం నుంచి లిబర్టీ వరకు పాదయాత్రగా తరలి వెళ్లారు. అక్కడ మానవహారం నిర్వహించి, అవినీతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగస్వామ్యులైన వివిధ విభాగాల ప్రభుత్వ సిబ్బంది, అధికారులతో పాటు, ప్రజల్లో కూడా చైతన్యం తీసుకువచ్చేలా అవినీతి వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహించాలని హౌసింగ్ కార్పొరేషన్ నిర్ణయించింది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించడమే కాకుండా, క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తున్న సంగతి తెలిసిందే. అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను, హెల్ప్ డెస్క్, కాల్ సెంటర్ల ద్వారా ప్రజలకు వివిధ రకాల సేవలు అందిస్తున్నది. హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమం అనేది తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బంది లో నైతికతను పెంచేందుకు ఉద్దేశించినదని ఇలాంటివి నిరంతరం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నది.

## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

(మొదటిపేజీ తరువాయి)
తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

**బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి**

**మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మిడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మిడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## నీలి విప్లవంలా మత్స్య సంపద

(మొదటిపేజీ తరువాయి)
కేంద్రంలోని ఎల్లమ్మ చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ లు వెల్లడించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో 5.17 లక్షల రూపాయలతో 3 లక్షల చేప పిల్లలు విడుదల చేశారు. ఎల్లమ్మ చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా 253 మంది మత్స్య కారుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.నియోజకవర్గం మొత్తం 165 చెరువులకు గాను 38 లక్షల 92 వేల ఉచిత చేప పిల్లలు విడుదల చేయనున్నారు.ఈ పథకం వల్ల నియోజకవర్గంలో 4,144 మంది మత్స్య కారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కారులను ఆర్థికంగా బలోపేతం చేసి,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్య శాఖ కీలకంగా మారేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఇప్పటికే నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు 3 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్ అందించడం జరిగింది. అంతేకాకుండా ప్రమాదవశాత్తు మత్స్యకారులు మరణిస్తే వారికి గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చి 5లక్షల రూపాయలు బీమా కల్పిస్తూ వారికి కుటుంబానికి భరోసా కల్పిస్తుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో వెటర్నరీ హాస్పిటల్ నూతన భవనాన్ని



నిర్మించి అధునాతన వెటర్నరీ హాస్పిటల్ నిర్మించాలని, అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న మోడర్న్ చేపల మార్కెట్ ను పూర్తి చేయాలని ,వెటర్నరీ డాక్టర్ పోస్టు మంజూరు చేయాలని,గోపాల మిత్ర సమస్యలు పరిష్కరించాలని మత్స్య పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తికి స్పందించి హుస్నాబాద్ పశువైద్య శాల ఆధునీకరణ , చేపల మార్కెట్ , స్టోరేజ్ సెంటర్ ,పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. గురుకులాల్లో మటన్ ,చికెన్ లాగా చేపలు కూడా మెనూ ఉండాలని ఇటీవల మంత్రి వాకిటి శ్రీహరి లేవనెత్తిన అంశాలు గురుకులాల్లో మెనూ లో చేపలు కూడా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు లో 3 లక్షల చేప పిల్లలు వేయగా ఇంకో 60 వేల చేప పిల్లలు , రొయ్యలు వేయాలని కోరారు. హుస్నాబాద్ టూరిజం అభివృద్ధి చేస్తున్నామని ఇక్కడికి వచ్చే వారు చేపలు కొనేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ

ఎప్పుడూ నియోజకవర్గం గురించి ఆలోచించే వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు.మత్స్య శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 123 కోట్లు కేటాయించారనీ దానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ బడ్జెట్ లో 84 కోట్ల చేపపిల్లలు 10 కోట్ల రొయ్య పిల్లలు రాష్ట్రంలో ఉన్న 26వేల నీటి వనరుల్లో ఉచిత చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందనీ వెల్లడించారు. గతంలో చేపపిల్లల పంపిణీలో విషయంలో అవకతవకలు జరిగాయని ఈసారి ఏ చేప దాని సైజు ,అవి ఎన్ని చేప పిల్లలు అని తెలిపేలా పారదర్శత కోసం చెరువుల వద్ద సైన్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మత్స్య సంపదపై రాష్ట్రంలో 5 లక్షల మంది మత్స్య కారుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.చేపల ఉత్పత్తి కేంద్రాలు పెంచి గణనీయంగా పెంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ,అత్యాధునిక సదుపాయాలతో ఫిష్ మార్కెట్లు కూడ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గుర్తించిన మత్స్యకారులకు కోటి40 లక్షలతో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చామనీ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# మాకు ఇందిరమ్మ రాలే

**స్థలమిచ్చి... ఇల్లు ఇవ్వండి**

**ఉత్తమ ఫలితాలకై ప్రత్యేక తరగతులు**

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి**





**మోటకొండూరు/ అక్షిత న్యూస్:**

విద్యార్థిని, విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచి ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కింద విద్యార్థులకి ఇచ్చే భోజనం, మెనూను పరిశీలించారు. విద్యార్థులకి ఇచ్చే ఆహారంలో సరిపడా పప్పు , కూరగాయలు ఎక్కువగా లేవని జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాల్సిన ఆహారాన్ని ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు.జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో బాలుర, బాలికల టీమ్ లు 1,2 పతకాలు సాధించినందుకు విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు.క్రీడల్లో మాదిరిగానే చదువులో కూడా సత్తా చాటాలని సూచించారు. విద్యార్థుల క్లాస్ రూమ్ ను పరిశీలించి ఎంత మంది విద్యార్థులు వచ్చారు. ఎంత మంది రాలేదు అని అడిగి తెలుసుకొని పాఠశాలకు రాని విద్యార్థుల ఇండ్లకు ఫోన్ చేసి పిలిపించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. 3 నుండి 5 మంది విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల రాకపోతే ఎలా వెంటనే వారిని పిలిచి ప్రత్యేక శ్రద్ధ వహించి రోజు పాఠశాలకు వచ్చేలా చూడాలన్నారు.

పదవ తరగతికి పాఠాలు టీచర్స్ కి వార్షిక పరీక్షల వరకు అత్యవసరమైతే తప్ప సెలవులు ఇవ్వొద్దని హెడ్మాస్టర్ కి ఆదేశించారు.పాఠశాలలో కీర్తి కుమార్ అనే విద్యార్థి సార్ మాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదు అని కలెక్టర్ ని ధైర్యంగా అడగగా వెంటనే సంబంధిత ఎంపీడీఓతో మాట్లాడి విచారించగా వాళ్లకు ఇల్లు కట్టుకోవడానికి స్థలం లేకపోవడంతో రెండవ విడత లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని తెలుసుకొని జిల్లా కలెక్టర్ విద్యార్థికి వివరించారు. విద్యార్థి ధైర్యాన్ని మెచ్చుకొని విద్యార్థిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ (డి) పార్టీకి తెలంగాణ ఉద్యమకారులకు మద్దతు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




టిఆర్ఎస్ (డి) పార్టీ తెలంగాణ ఉద్యమకారుల కోసం పోరాటం చేస్తుంది. తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలను విడిచిపెట్టి జైలు పాలై ఎన్నో కేసులు బనాయించుకొని ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యను పట్టించుకున్న నాధుడే లేడు. అందుకే తెలంగాణ ఉద్యమకారుల కోసం టిఆర్ఎస్ ( డి) పార్టీ ఉద్యమం చేయాలని నిర్ణయించుకున్నది. తెలంగాణ ఉద్యమ కారులకు ఇండ్ల స్థలం కేటాయించడంతో పాటు ఇండ్లు నిర్మించాలని వారికి నెలకు 25 వేల రూపాయలు జీతముగా చెల్లించాలని వారి కుటుంబ సభ్యులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని వారికి ఉచిత వైద్యం అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఉచిత విద్య కల్పించాలని టిఆర్ఎస్ ( డి) డిమాండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

## పేదల కలకు సాకారం

**మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్**

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మునీరాబాద్, పూడూరు, అత్వెల్లి గ్రామాల్లో నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాల గృహ కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తోందన్నారు. ఈ పథకం లక్షలాది కుటుంబాలకు ఆశ, ఆత్మవిశ్వాసం, భద్రత ఇచ్చిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రశంసలు కురిపిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, గుండ్లపోచంపల్లి పోచంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లు వేగిరం చేయాలి

**మరిన్ని కేంద్రాలు అవసరం**

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి :**



మొక్కజొన్న ధాన్యంకు సరిపడా కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారులకు సూచించారు.మీరుదొడ్డిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. జాలి యంత్రాలు పనిచేయడం లేదని ఇబ్బందికి గురవుతున్నామని వారం రోజులైనా ధాన్యం కొనుగోళ్లు జరగడం లేవని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.మార్కెట్లో సరైన సదుపాయాలు కల్పించాలని మార్కెట్ కమిటీ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. మిరుదొడ్డి తొగుటలో మాత్రమే మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేంద్రాలు ఉండడంతో ధాన్యం మొత్తం ఇక్కడికి రావడంతో చాలా ఇబ్బంది ఎదురవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దుబ్బాక, దౌల్తాబాద్ లో మొక్కజొన్న దానిని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మిరుదొడ్డిలో కూరగాయల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఒంటిమామిడి మార్కెట్ కమిటీ కార్యదర్శి రేవంతును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలో గీతంవిద్యార్థికి గోల్డ్ మెడల్

**ఇండియన్ పికిల్ బాల్ నేషనల్స్-2025లో అద్భుత ప్రతిభ చాటిన ఆశ్రిత రాజు దాట్ల**

**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :**



భారతీయ పికిల్ బాల్ జాతీయ పోటీ–2025లో 18 ఏళ్లలోపు బాలికల రాష్ట్ర జట్టు ఈవెంట్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని బీ.ఆర్క్ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల అద్భుత ప్రతిభ కనబరచి బంగారు పతకాన్ని గెలుపొందింది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ టోర్నమెంటును భారతీయ పికిల్ బాల్ అసోసియేషన్ బెంగళూరులో ఈనెల 13 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తోంది.కర్ణాటక పికిల్ బాల్,ప్రియా ఉత్పత్తి–సబాలా (మిల్లెట్లతో తయారీ), ఇండియన్ పికిల్ బాల్ అసోసియేషన్,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ ఛాంపియన్ షిప్, దేశవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి యువ ప్రతిభను ఒకచోట చేర్చింది.ఈ పోటీలో అసాధారణ నైపుణ్యం,క్రీడా స్ఫూర్తి, అంకితభావాన్ని ప్రదర్శించిన ఆశ్రితకు డైరెక్టర్ ప్రవృత్ బిహెచ్, చీఫ్ రిఫరీ కునాన్ పోఖామా సంతకాలతో కూడిన ప్రశంసా పత్రంతో పాటు బంగారు పతకాన్ని ఇచ్చి సత్కరించారు.ఆశ్రిత సాధించిన అత్యుత్తమ విజయానికి గీతం సీనియర్ నాయకత్వం అభినందనలు తెలిపింది.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎం.నారాయణరావు చౌదరి తదితరులు జాతీయ వేదికపై గీతం తరఫున అద్భుతంగా ప్రాతినిధ్యం వహించి, విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలిచినందుకు ఆమెను ప్రశంసించారు.క్రీడా రంగంలో ఆమె నిరంతరం రాణించాలని వారు అభిలషించారు.




## ఆపదలో ఆపన్న హస్తం

**మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం**

**చేర్యాల, అక్షిత ప్రతినిధి :**



చేర్యాల మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గర్నపల్లి బాలమణి ఇటీవల అనారోగ్యంతో మరణించినందున శనివారం బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు నరేష్ రెడ్డి, బాల్ రెడ్డిలు కలిసి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, 75 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గర్నపల్లి చంద్రం, రవికుమార్, నవీన్ కుమార్, రాజబాబు, నరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

దామరచర్ల ఐసీడిఎస్ ప్రాజెక్టు పరిధిలోగల తోపుచర్ల గ్రామ హై స్కూల్ లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమము నిర్వహించారు. లీగల్ ఆఫీసర్ వెంకన్న మాట్లాడుతూ కిశోర బాల బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాల్యవివాహం చేస్తే అందుకు శిక్షలు జరిమానాలు గురించి వివరించారు. పిల్లలకు అక్రమ దత్తత, శిశువిక్రయాలు, భ్రూణ హత్యలవల్ల కలిగే శిక్షలు వాటి గురించి పిల్లలకు అవసరమయ్యే హెల్ప్ లైన్లు 1098, 100 పిల్లలకు తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పర్సనల్ హైజిన్ గురించి పోషకాహారం గురించి తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్స్ జె.నాగమణి, జి.లక్ష్మి , హై స్కూల్ హెచ్ఎం అరుణకుమారి, హై స్కూల్ టీచర్స్ జి.రమేష్, ఎండి.జాఫర్, డి.సాయికుమార్, డి. స్వాతి, వి.శ్రీనివాసులు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రమేష్, ఐసిపిఎస్ రమణి,ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ కవిత, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ,లలిత, తిరుపతమ్మ, బాల బాలికలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతో భవిత

**నాగార్జున స్కూల్లో ప్లే స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాలలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్లే స్టేషన్ ప్రారంభించారు. అనంతరం వారు విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు జమీల్, జెల్ల వెంకటేష్, రామిని రమేష్, అక్రమ్, రామన్నపేట మాజీ సర్పంచ్ శిరీష శిరీష పృధ్వీరాజ్ నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు పాఠశాల సిబ్బంది మరియు తదితరుల పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా అనుమతులివ్వాలి

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం**

**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :**



జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టిజిఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.శనివారం కలెక్టర్ చాంబర్లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు.ఎస్సీ 12, ఎస్ టి 4,పీహెచ్సీ1లకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎం లింగేశ్వర్ గౌడ్,ఐ.పి.ఓ.నర్సింగ్ రావు,ఎల్.డి ఎం విజయ్ కుమార్, సీటిఓ ప్రవీణ్ కుమార్, యం.నరేశ్ అసిస్టెంట్ హైడ్రాలాజిస్ట్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్,విద్యుత్ ఎస్సీ వెంకటరమణ, ఎస్ఆర్ఓ కృష్ణ గౌడ్,సాయి తేజ రెడ్డి, ఇరిగేషన్ ఈ ఈ బ్రహ్మానంద, డిపిఓ సుధాకర్ రెడ్డి,లేబర్ శాఖ తిలక్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ దేశవ్యాప్త కుట్ర

**డాక్టర్ ఆర్.ఎస్. రత్నాకర్**

**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి.**



ఎస్సీ వర్గీకరణ పేరుతో దళిత సమాజాన్ని విడగొట్టే పనిలో కొన్ని రాజకీయ పార్టీలు నిమగ్నమై ఉన్నాయని, ఇది దేశ చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర అని మాల మహానాడు, రాక్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్. రత్నాకర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.శనివారం భద్రాచలం హరిత టూరిజం హోటల్లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ..."ఎస్సీ వర్గీకరణకు మొదటి బీజం ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ వేశారు. తరువాత దీనిని దేశమంతటా అమలు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. తెలంగాణలో వర్గీకరణను అమలు చేయడం, కర్ణాటక ప్రభుత్వం అదే మార్గాన్ని అనుసరించడం ఇవి అన్నీ ఒకే రాజకీయ అజెండా భాగమే" అని డాక్టర్ రత్నాకర్ అన్నారు.ఎస్సీలకు రిజర్వేషన్ల పేరుతో అందించే లాభాలు కేవలం వందలో నలుగురికే పరిమితమవుతున్నాయని, దేశవ్యాప్తంగా నమోదైన 1,108 ఎస్సీ కులాలకు ఈ లాభాలను ఎలా పంచుతారో కేంద్రం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు.

అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ వర్గాల మధ్య నాలుగు సీట్లను ఎలా సమానంగా పంచుతారో స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు."దళితుల ఐక్యతను దెబ్బతీసే ఈ చర్యలు మాల వర్గంపై స్పష్టమైన రాజకీయ దాడి" అని పేర్కొన్న రత్నాకర్, కొందరు రాజకీయ నాయకులు మాల వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యవహరిస్తున్నారని విమర్శించారు.మాల వర్గంలోనుంచి ఎన్నో ప్రజా ప్రతినిధులు వచ్చినప్పటికీ, సమాజంపై జరుగుతున్న అన్యాయాలపై వారు మౌనం పాటించడం విచారకరమని వ్యాఖ్యానించారు. "రిజర్వేషన్ల లాభం పొందిన కొంతమంది మాల ఉద్యోగులు కూడా తమ స్వకులంపై జరుగుతున్న అన్యాయాలను పట్టించుకోకుండా, రాజకీయ పార్టీలకు మాత్రమే విధేయత చూపుతున్నారు. ఇది జాతికి తీవ్రమైన నష్టం" అని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మాల సమాజం ఇంతకుముందెన్నడూ ఎదుర్కోని సంక్షోభ పరిస్థితిని ఎదుర్కొంటోందని, ఈ నేపథ్యంలో ప్రతి మాల వ్యక్తి కళ్ళు తెరిచి, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని రత్నాకర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పల్లంటి రమేష్, అల్లాడి పాల్ రాజు, బొజ్జ వెంకటేశ్వర్లు, చిట్టి రాజారత్నం, బాబు, బండి కల్ల రవిబాబు, బత్తుల రమేష్, బిట్ర సాయిబాబు, బల్లెం లక్ష్మణ్, కనపర్తి రాజారావు, నెల్లి సూరిబాబు, కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం.

**హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో మూడు లక్షల చేప పిల్లలను వదిలిన మంత్రి వాకిటి శ్రీహరి**

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి**



హుస్నాబాద్ పట్టణంలో మంత్రి వాకటి శ్రీహరి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు మత్స్యకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ లోని ఎల్లమ్మ చెరువులో శనివారం 5.17 లక్షల రూపాయలతో 3 లక్షల ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ లు హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మొత్తం 165 చెరువులకు గాను 38 లక్షల 92 వేల ఉచిత చేప పిల్లలు విడుదల చేయనున్నారన్నారు. అంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఈ పథకం వల్ల నియోజకవర్గంలో 4,144 మంది మత్స్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యశాఖ కీలకంగా మారేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్డిఓ రామ్మూర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంకచందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కు శ్రీనివాస్ ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలు మత్స్య కార్మికులు భారీగా పాల్గొన్నారు

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం..

బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగర్ బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించడం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది. బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే

**బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగర్ బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించడం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు.**

# రాహుల్ రాజకీయ అపరిపక్వత

హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏవీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి. ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు–ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగర్‌బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం. తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది.

ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి.



బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ–కారగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువతకు తెలపాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృతంగా జరిగిన చర్చ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది. ఇవన్నీ విశ్లేషించని రాహుల్ తనదైన రీతిలో విమర్శలు చేయడం ఆయన రాజకీయ అపరిపక్వతను సూచించింది.

## పరిశ్రమల స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :**

పరిశ్రమల స్థాపనతో పదిమందికి ఉపాధి లభించే విధంగా ఇంజనీరింగ్ డిప్లమా విద్యార్థులు ముందుకెళ్లాలని జిల్లా పరిశ్రమల మేనేజర్ రామలింగేశ్వర గౌడ్ తెలిపారు. శనివారం కోస్గి పట్టణంలో ని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ డిప్లమా విద్యార్థులకు పరిశ్రమల వ్యవస్థాపకతపై అవగాహన కల్పించారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని స్వయం ఉపాధి వల్ల ఇతరులకు కూడా ఆదుకునేలా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపిఓ నర్సింగరావు ఎల్డీఎం విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వెంకటరెడ్డి, ఏడీసీ మేనేజర్ నవీన్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సేవల ప్రమాణాన్ని పెంచడమే పోలీసు లక్ష్యం

**ఆత్మకూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్..**





**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూరు సర్కిల్ కార్యాలయ పనితీరు, రికార్డులు, భద్రతా ప్రమాణాలపై సమగ్ర సమీక్ష, రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణ చేయాలి. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలి. నేరాల అదుపులకు పటిష్టమైన చర్యలు చేపడుతూ గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పరిధిలోని ఆత్మకూరు సర్కిల్ కార్యాలయాన్ని "వార్షిక తనిఖీలలో" భాగంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం సర్కిల్ కార్యాలయంలో రికార్డ్స్ ను, తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. సర్కిల్ కార్యాలయం పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఆత్మకూరు సీఐ, శివకుమార్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ యొక్క బలం క్రమశిక్షణ, కర్తవ్యనిష్ఠ, పారదర్శకత. వార్షిక తనిఖీలు కేవలం పరిశీలన మాత్రమే కాదు సేవా ప్రమాణాలను ఇంకా మెరుగుపరచే అవకాశం. ప్రజలు పోలీసులపై నమ్మకం ఉంచే విధంగా ప్రతి అధికారి పనిచేయాలి. శుభ్రత, రికార్డులు, స్పందన సమయాలు, ప్రజా సేవలో వినయశీలత ప్రతి పోలీసు అధికారి ప్రధాన ధ్యేయం కావాలి. వనపర్తి జిల్లా ప్రజల భద్రత కోసం మా యంత్రాంగం ఎప్పుడూ సజ్జంగా ఉంటుంది పోలీసు శాఖ శక్తి మా క్రమశిక్షణలో, సేవా నిబద్ధతలో ఉంటుంది. వార్షిక తనిఖీలు ఒక బాధ్యత పరిశీలన మాత్రమే కాదు %–% ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే మార్గం. ప్రతి పోలీసు అధికారి ప్రజల భద్రత, న్యాయం, విశ్వాసం అనే మూడు ముఖ్య లక్ష్యాలను ఎప్పటికప్పుడు గుర్తు పెట్టుకుని పనిచేయాలి. సర్కిల్ కార్యాలయంలో శుభ్రత, రికార్డుల పారదర్శకత, స్పందన వేగం, ప్రజలతో వ్యవహరించే తీరు ఇవే పోలీసు శాఖ నిజమైన ప్రతిఛాయ. నేరాల నియంత్రణ కోసం గస్తీ, పహారా మరింత బలోపేతం చేసి, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయడం మనమందరి బాధ్యత. వనపర్తి జిల్లా ప్రజల భద్రత, శాంతి, సౌకర్యం కోసం మా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వైద్యం వికటించి 17 మంది

# చిన్నారులకు అస్వస్థత

**సాగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం**

**ఎంక్వైరీ కమిటీ వేసిన అదనపు కలెక్టర్**

**కమిటీ ఇచ్చిన రిపోర్టుతో చర్యలు**



**నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి :**

నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం దారుణం చోటుచేసుకుంది ఇంజక్షన్ వికటించి 17మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. జ్వరం రావడంతో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన చిన్నారులకు ఆసపత్రి సిబ్బంది డాక్టర్ల నిర్లక్ష్యంతో ఇంజక్షన్ వికటించి తీవ్రఅస్వస్థతకు గురయ్యారు. ఇంజక్షన్ తీసుకున్న అరగంట తర్వాత 17 మంది చిన్నారులకు తీవ్ర జ్వరం వాంతులు విరోచనాలు కావటంతో వారి తల్లిదండ్రులు హుటాహుటిన మళ్లీ ఆసుపత్రికి తీసుకురావడంతో వారిని ఐసియులో ఉంచి చికిత్స అందించారు. కొంతమంది చిన్నారులకు ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, మరి కొంతమంది చిన్నారులకు కండరాలు బిగుసుకు పోవడం కనిపించింది. ఇదంతా పూర్తిగా డాక్టర్ల నిర్లక్ష్యమేనని చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో రాత్రి సమయంలో డాక్టర్లు, నర్సులు కనిపించారని ఒకవేళ ఉన్నా కూడా వారు అశ్రద్ధతో బద్ధకాన్ని ప్రదర్శించి స్వీపర్లు వార్డ్ బోయ్, కేర్ టేకర్లతో పేషెంట్లు వస్తే మీరు చూసుకోండి అని హుకుం జారీ చేస్తారని చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**చిన్నారులను పరామర్శించిన అదనపు కలెక్టర్ నారాయణ అమిత్**

శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురైన చిన్నారులను శనివారం ఉదయం అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ పరామర్శించారు.

రాత్రి జరిగిన ఘటనకు సంబంధించి చిన్నారుల తల్లిదండ్రులతో కాసేపు మాట్లాడారు. ఆ తర్వాత పూర్తి వివరాలను డీఎంహెచ్ఓ మాతృ నాయక్ డ్యూటీ డాక్టర్లను నర్సులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై ఏమైనా చర్యలు తీసుకుంటారా అని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఎంక్వయిరీ కమిటీ వేసి వాళ్ళు ఇచ్చిన రిపోర్టుతో చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు.

ఘటన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లడం అందుకు ఆయన స్పందించడం విశేషం.

**ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి పరామర్శ**

అస్వస్థతకు గురైన చిన్నారులను స్థానిక ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటన బాలల దినోత్సవం రోజు జరగటం చాలా బాధాకరమని ఈ ఘటనపై ఎంక్వయిరీ కమిషన్ వేయడం జరిగిందని ఇది మానవ తప్పిదం ద్వారా జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనపై సమీక్ష జరపాలని కలెక్టర్ అదనపు కలెక్టర్లను కోరడం జరిగిందని చిన్నారులకు ఇచ్చిన సూది మందు ఏదైతే ఉందో ఆ శాంపిల్ సేకరించి డ్రగ్ ఇన్స్పెక్టర్ కు పంపడం జరిగిందని ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత తీసుకోవలసిన చర్యలపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు.



## ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి :**

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**




**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్న గూడ పరిధిలో నూతనంగా నెలకొల్పిన ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, నిర్వాహకులు తిరుమల్ రెడ్డి, మల్లారెడ్డి తో కలిసి శనివారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పట్నం ప్రజలతో పాటు వివిధ జిల్లాల నుండి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వ్యాపార ఆలోచన లేకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజార్ బిక్షపతి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాస్పిటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పూర్తయిన డబుల్ ఇండ్ల పంపిణీకి చర్యలు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :**



పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై శనివారం ఆమె గృహనిర్మాణ శాఖ పీడి,ఆర్డీవోలు, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో దాదాపుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయ్యాయని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు

ఇందులో భాగంగా బుధవారం నాటికి లబ్ధిదారుల జాబితాలను రూపొందించాలని, లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నచోట శుక్రవారం లాటరీ ద్వారా ఎంపిక చేయాలని, ఎంపికైన లబ్ధిదారులకు. ఇండ్లను పంపిణీ చేసేందుకుగాను శనివారం నాటికి ప్రొసీడింగ్స్ సిద్ధం చేయాలని, సంబంధిత శాసనసభ్యుల సమ్మతితో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా మంత్రుల ద్వారా లబ్దిదారులకి ఇండ్లను పంపిణీ చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎలాంటి ఆరోపణలకు తావివ్వకుండా, జీవోలోని నియమ, నిబంధనల ప్రకారం ప్రక్రియ మొత్తం నిర్వహించాలని, ప్రత్యేకించి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మొత్తం వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీతో పాటు, ఆర్డీవోలు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, తయారు చేయాల్సిన ప్రొసీడింగ్స్, ,ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని ఆమె గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని ఆమె ఆదేశించారు.

## జడేజా జోరుతో

# సఫారీలు డీలా..

**తొలి టెస్టులో గెలుపు వాకిట భారత్..!**

**కోల్‌కతా:** ఈడెన్ గార్డెన్స్‌లో జతొలి టెస్టులో భారత్ పట్టుబిగించింది. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా(4-29) స్పిన్ మ్యాజిక్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లు తోకముడవగా మ్యాచ్ టీమిండియా గుప్పిట్లోకి వచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప ఆధిక్యమే వచ్చినా.. స్పిన్ ద్వయం కుల్దీప్, జడ్డూలు తిప్పేయడంతో రెండో ఇన్నిగ్స్‌లోనూ పర్యాటక జట్టు ఆలౌట్ ప్రమాదంలో పడింది. ప్రధాన ఆటగాళ్లు చేతులెత్తేయగా కెప్టెన్ తెంబ బవుమా(29 నాటౌట్) పోరాడుతున్నాడు. రెండోరోజు మ్యాచ్‌ను శాసించిన భారత్ మూడో రోజే జయభేరి మోగించడం ఖాయం.

సొంతగడ్డపై మరో టెస్టు సిరీస్‌లోనూ భారత జట్టు గెలుపు వాకిట నిలిచింది. ఈడెన్ గార్డెన్స్‌లో స్వల్ప స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో.. బౌలర్ల జోరుతో టీమిండియా పట్టుబిగించింది. ఓవర్ నైట్ స్కోర్ 37/1తో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌ను.. లెగ్ స్పిన్నర్ హర్మాన్(4-30) దెబ్బకొట్టాడు. అతడి విజృంభణతో ప్రధాన ఆటగాళ్లు పెవిలియన్ చేరగా.. దక్షిణాఫ్రికాకు 30 పరుగుల ఆధిక్యం లభించింది. దాంతో.. రెండో ఇన్నింగ్స్‌లో గొప్పగా ఆడి మ్యాచ్‌లో నిలవాలనుకున్న సఫారీలకు రవీంద్ర జడేజా(4-29) దిమ్మదిరిగే షాకిచ్చాడు. అతడికి చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్(2-12) కూడా తోడవ్వగా పర్యాటక జట్టు కష్టాలు రెట్టింపయ్యాయి.





మార్కో యాన్సెన్ జతగా తెంబా బవుమా(29 నాటౌట్) కాసేపు ప్రతిఘటించారు. కానీ, కుల్దీప్ ఓవర్లో పెద్ద షాట్‌కు యత్నించిన యాన్సెన్ స్లిప్‌లో రాహుల్ చేతికి చిక్కాడు. దాంతో.. ఏడో వికెట్ కోల్పోయిన సఫారీ టీమ్ ఆలౌట్ అంచున నిలిచింది. అయితే.. వెలుతురు లేమి కారణంగా మరో పది ఓవర్లకు ముందు ఆటను నిలిపివేశారు.

**తొలి వికెట్‌కు 57 రన్స్**

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు రియాన్ రికెల్టన్(23) ఎడెన్ మర్క్‌రమ్(31)లు ధనాధన్ ఆడుతూ భారత్‌పై ఒత్తిడి పెంచాలనుకున్నారు. తొలి వికెట్‌కు 57 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని జస్ప్రీత్ బుమ్రా విడదీసి వికెట్ల వేటకు తెరతీశాడు. మొదట రికెల్టన్‌ను బౌల్డ్ చేసిన యార్కర్ కింగ్ ఆ తర్వాత.. మర్క్‌రమ్‌ను పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ తెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ బోల్తా కొట్టించాడు. 82కే మూడు వికెట్లు పడిన వేళ.. కుర్రాళ్లు టోనీ బ్రిట్జ్(24), ట్రిస్టన్ స్టబ్స్(15 నాటౌట్) సఫారీ టీమ్‌ను ఆదుకున్నారు. వీరిద్దరూ కీలక రన్స్ జోడించి స్కోర్ వంద దాటించారు. అయితే.. ఈ జోడీని విడదీసిన బుమ్రా.. ఆ తర్వాత మరో రెండు వికెట్లు తీసి దక్షిణాఫ్రికా పతనాన్ని శాంసించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా టెయిలెండర్ల సాయంతో స్టబ్స్ జట్టు స్కోర్ రెండొందలు దాటించాలనుకున్నాడు. కానీ.. హర్మర్, కేశవ్ మహరాజ్(0)లను ఔట్ చేసిన బుమ్రా 159కేసఫారీల ఇన్నింగ్స్ ముగించాడు.

### రస్సెల్, పథిరన, డికాక్ వేలంలోకి..

## పది ఫ్రాంచైజీల రిటెన్షన్ జాబితా ఇదే..!



**ముంబై:** ఐపీఎల్ పందొమ్మిదో సీజన్ రీటెన్షన్‌లో స్టార్ ఆటగాళ్లకు షాక్ తగిలింది. జట్టుకు భారంగా మారిన పలువురు మ్యాచ్ విన్నర్లను ఫ్రాంచైజీలు మొహమాటం లేకుండా వదిలేశాయి. బిగ్ హిట్టర్లు, పేసర్లను రిలీజ్ చేసిన పది జట్లు వేలంలో కొత్తవాళ్లను కొనేందుకు సిద్ధమవుతున్నాయి. కొన్నాళ్లుగా నమ్మకంగా ఆడుతున్న ఆండ్రూ రస్సెల్, వెంకటేశ్ అయ్యర్‌ను కోల్‌కతా వద్దనుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా 11 మందిని పక్కన పెట్టేసింది. వీరిలో యువ పేసర్ క్వింటన్ మథీశ పథిరన ఒకడు. ఊహగానాలకు తెరదించుతూ విల్ జాక్స్ ను ముంబై ఇండియన్స్ అట్టిపెట్టుకుంది. ప్రస్తుతం ఏ ఫ్రాంచైజీ ఎవరిని పంపించేసింది? ఎవరి వద్ద ఎన్ని కోట్ల పర్స్ ఉంది? అనే విషయాలు మీకోసం..ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ట్రేడింగ్ డీల్స్, ఆటగాళ్ల రీటెన్షన్ మునుపెన్నడూ లేనంత ఆసక్తి రేపుతోంది. కొన్ని సీజన్లుగా జట్టులో భాగమైన కీలక ఆటగాళ్లను రిలీజ్ చేశాయి ఫ్రాంచైజీలులు. సన్‌రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్‌ను అట్టిపెట్టుకుంది. కానీ, స్పిన్నర్లు ఆడం జంపా, రాహుల్ చాహర్‌లను ఆరెంజ్ ఆర్మీ రిలీజ్ చేసింది. వేలానికి ముందే ట్రేడింగ్‌లో శార్దూల్ ఠాకూర్ ను లక్నో నుంచి రూ.2 కోట్లకు కొన్న ముంబై.. గుజరాత్ నుంచి రూ.2.6కోట్లకు షెర్ఫానే రూథర్‌ఫోర్డును దక్కించుకుంది. విల్ జాక్స్‌ను రీటైన్ చేసుకున్న ముంబై నలుగురు విదేశీ క్రికెటర్లను సాగనంపింది. ఇప్పుడు ఈ ఫ్రాంచైజీ వద్ద రూ.2.75 కోట్లు ఉన్నాయంతే.

### టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు బాదిన

## బ్యాట్స్‌మెన్‌గా రిషబ్ పంత్..!

**వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మను వెనక్కి నెట్టి..!**



**కోల్‌కతా:** భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న కోల్‌కతాలో టెస్ట్‌లో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఓ మైల్‌స్టోన్ చేరుకున్నాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత బ్యాట్స్‌మెన్స్‌గా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన పంత్ 24 బంతుల్లో 27 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఇందులో పంత్ రెండు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. దాంతో టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత బ్యాట్స్‌మెన్‌గా ఘనత సాధించాడు. పంత్ 83 టెస్ట్ ఇన్సింగ్స్‌లో 92 సిక్సర్లు బాదాడు. మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ 180 ఇన్నింగ్స్‌లలో 91 సిక్సర్లు కొట్టాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 116 ఇన్నింగ్స్‌లలో 88 సిక్సర్లు బాది మూడో స్థానంలో ఉన్నాడు. అలాగే, 130 ఇన్నింగ్స్‌లో 80, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ144 ఇన్నింగ్స్‌లో 78 సిక్సర్లతో ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు.

ఇదిలా ఉండగా.. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 189 పరుగులు చేసి దక్షిణాఫ్రికా కంటే 30 పరుగుల స్వల్ప ఆధిక్యంలో నిలిచింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు సమయంలో గాయం కావడంతో రిటైర్డ్ హర్ట్ అయ్యాడు. భారత తొలి ఇన్నింగ్స్ తొమ్మిది వికెట్ల వద్ద ముగిసింది. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులు చేసింది. భారత్ తరఫున కెఎల్ రాహుల్ 39 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, వాషింగ్టన్ సుందర్ 29 పరుగులు చేశాడు. రాహుల్, వాషింగ్టన్ రెండో వికెట్‌కు అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. రిషబ్ పంత్ (27), రవీంద్ర జడేజా (27), అక్షర్ పటేల్ (14), ధ్రువ్ జురెల్ (14), యశస్వి జైస్వాల్ (12), కుల్దీప్ యాదవ్ (1), మహ్మద్ సిరాజ్ (1) పరుగులు చేయగా.. బుమ్రా ఒక పరుగు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా బౌలర్ సైమన్ హార్మర్ నాలుగు వికెట్లు, మార్కో జాన్సెన్ మూడు వికెట్లు దక్కగా.. కేశవ్ మహారాజ్, కార్బిన్ బాష్ తలా ఒక్కో వికెట్ తీశారు.




## బిజినెస్ Business

### ఫాస్టాగ్‌లేని వాహనదారులకు

## గుడ్‌న్యూస్..

**ఇకపై రెండింతలు చెల్లించాల్సిన అవసరం లేదు..**




**న్యూఢిల్లీ:** లేకుండా జాతీయ రహదారుల పై ప్రయాణించే వాహనదారులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ఫాస్టాగ్‌లేనివారికి టోల్ ప్లాజాల వద్ద విధిస్తున్న రెట్టింపు ఛార్జీ ల నిబంధనను సడలించింది. ఇకపై కేవలం 25 శాతం అదనపు రుసుము చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధన నేటి నుంచి అమల్లోకి వచ్చింది.జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ఫాస్టాగ్ తప్పనిసరిగా తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఫాస్టాగ్ లేనివారు టోల్ రుసుముకు రెండింతలు చెస్తున్నారు. నగదు రూపంలో అయినా యూపీఐ ద్వారా చెల్లించినా ఇదే నిబంధన వర్తిస్తోంది. నేషనల్ హైవేలపై టోల్ ఫీజుగా రూ.100 చెల్లించాల్సి ఉంటే.. రూ.200 వరకూ వసూలు చేసే వారు. అయితే, ఆ నిబంధనలను కేంద్రం తాజాగా సడలించింది. తాజా నిబంధనల ప్రకారం.. ఫాస్టాగ్‌లేని వాహనదారులు యూపీఐ ద్వారా టోల్ ఛార్జీ చెల్లిస్తే 25 శాతం అదనంగా చెల్లిస్తే సరిపోతుంది. రూ.100కు 25 శాతం అదనంగా అంటే రూ.125 చెల్లించి వెళ్లొచ్చు. నగదు రూపంలో చెల్లిస్తే మాత్రం రెట్టింపు ఛార్జీ కట్టాల్సిందే. డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## వేల సంఖ్యలో గ్రాండ్ విటారా కార్లను వెనక్కి పిలిపించిన మారుతి సుజుకి...

**మారుతి సుజుకి నుంచి 39,506 గ్రాండ్ విటారా కార్ల రీకాల్**

**ఫ్యూయల్ లెవెల్ ఇండికేటర్‌లో లోపం ఉన్నట్లు గుర్తింపు**

**డిసెంబర్ 2024 నుంచి ఏప్రిల్ 2025 మధ్య తయారైన వాహనాల్లో సమస్య**

**లోపమున్న స్పీడోమీటర్**

**అసెంబ్లీని ఉచితంగా మార్చనున్న కంపెనీ**




**న్యూఢిల్లీ:** దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ తన ప్రముఖ మోడల్ గ్రాండ్ విటారాకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. ఫ్యూయల్ లెవెల్ ఇండికేటర్‌లో లోపం కారణంగా 39,506 గ్రాండ్ విటారా యూనిట్లను రీకాల్ చేస్తున్నట్లు వెల్లడించింది.2024 డిసెంబర్ 9 నుంచి 2025 ఏప్రిల్ 29 మధ్య తయారైన వాహనాల్లో ఈ సమస్యను గుర్తించినట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ వాహనాల్లోని ఫ్యూయల్ లెవెల్ ఇండికేటర్, వార్నింగ్ లైట్ ఇంధన స్థాయిని సరిగ్గా చూపించకపోవచ్చని తెలిపింది. సమస్య ఉన్న స్పీడోమీటర్ అసెంబ్లీని ఉచితంగా తనిఖీ చేసి, అవసరమైతే మార్చి ఇస్తామని స్పష్టం చేసింది. ప్రభావిత వాహన యజమానులను మారుతి అధీకృత డీలర్ వర్క్‌షాప్‌లు సంప్రదిస్తాయని కంపెనీ వివరించింది.మరోవైపు అమ్మకాల్లో మారుతి సుజుకి దూకుడు ప్రదర్శిస్తోంది. గత అక్టోబర్‌లో మొత్తం 2,20,894 యూనిట్లను విక్రయించి, అంతకుముందు ఏడాదితో పోలిస్తే 7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇదే సమయంలో దేశీయ అమ్మకాలు 1,80,675 యూనిట్లకు చేరి ఆల్-టైమ్ రికార్డు సృష్టించాయి.ఇటీవలే దేశీయ మార్కెట్లో 3 కోట్ల కార్ల అమ్మకాల మైలురాయిని దాటిన మారుతి, సెప్టెంబర్ త్రైమాసికంలో రూ. 3,349 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.

# యాపిల్‌ను వీడనున్న టిమ్ కుక్..

**ఆయన తర్వాత సీఈవో ఎవరు..?**



**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ, ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్ ను టిమ్ కుక్ త్వరలోనే వీడే అవకాశం కనిపిస్తోంది. టిమ్ కుక్ ఈ నెలలో 65 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన యాపిల్ సీఈవో బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలుస్తోంది. దీంతో టిమ్ కుక్ తర్వాత యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరు? అన్న చర్చ మొదలైంది. టిమ్ కుక్ వారసుడిగా ఎవరు రానున్నారు..? అన్న అంశం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో సీఈవో రేసులో సంస్థలో పనిచేస్తున్న జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.జాన్ ప్రస్తుతం యాపిల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. టిమ్ కుక్ తర్వాత ఆ అత్యున్నత పదవిని చేపట్టబోయే వ్యక్తి జాన్ టర్నస్‌గా ప్రచారం జరుగుతోంది. జాన్ దాదాపు 24 సంవత్సరాలుగా యాపిల్‌లో ఉంటూ.. కీలక పదవులను చేపట్టారు. ప్రస్తుతం ఆయన వయసు 50 ఏళ్లు. యాపిల్ సీఈవోగా బాధ్యతలు తీసుకున్నప్పుడు టిక్ కుక్ వయసు కూడా 50 సంవత్సరాలే. 2011లో టిమ్ కుక్ యాపిల్ సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ఎంతో కృషి చేశారు. ఆయన నాయకత్వంలో కంపెనీ తన ఉత్పత్తి శ్రేణిని భారీగా విస్తరించింది. టిమ్ కుక్ యాపిల్ ఆపరేషనల్ మాస్టర్ మైండ్ అయితే.. జాన్ టర్నస్ హార్డ్‌వేర్ ఆర్కిటెక్ట్. టర్నస్ 2001 లో యాపిల్‌లో చేరారు. ఆయనకు టిమ్ కుక్ దగ్గర మంచి పేరు ఉంది. అయితే సీఈవో బాధ్యతల నుంచి వైదొలిగే అంశం గురించి టిమ్ కుక్ ఇప్పటివరకు ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

## ఐరన్ "మ్యాన్ విజేత' డా.నరసింహా రెడ్డికి ఘన సన్మానం



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :**

ఇటీవల గోవాలో నిర్వహించిన ఐరన్ మ్యాన్ టైటిల్ విజేతగా నిలిచిన నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ న్యూరో వైద్యులు బిఎల్ నరసింహా రెడ్డిని వినాయక్ సాగర్ స్విమ్మింగ్ గ్రూప్ సభ్యులు శనివారం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. 64 దేశాలకు చెందిన పలువురు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఎనిమిది గంటల వ్యవధిలో 21కి.మీ.రన్నింగ్, 90 కి.మీసైక్లింగ్, 1.9.కి.మీ,ఈత పోటీల్లో విజేతగా నిలిచానని అన్నారు. రన్నింగ్, సైక్లింగ్, కష్టం కాలేదు కాని అరేబియా సముద్రంలో అలలు, నిర్దేశించిన రూట్ మ్యాప్ లక్ష్యాన్ని చేరుకోవడం సులభం కాదన్నారు. కఠోర దీక్షతో ఈ విజయాన్ని సాధించానని అన్నారు. సీనియర్ సిటిజన్ వెంకటరమణ మాట్లాడుతూ డా.నరసింహ రెడ్డి ఐరన్ మ్యాన్ విజేతగా గెలుపొందడం చాల అభినందనీయమని,నిర్మల్ జిల్లా కు గర్వకారణం అని కొనియాడారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో, ఈత పోటీల్లో ముందుకెళ్లాలని సూచించారు. నేను 72సం, వయస్సు లోకూడా ప్రతిరోజు వినాయక సాగర్ లో ఈత కొడుతానని అన్నారు. ప్రతి ఒక్కరు ఈత నేర్చుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్విమ్మింగ్ సభ్యులు గుమ్ముల అశోక్, బోడ శ్రీనివాస్, ఈదన్నగారి రాజేశ్వర్, ఆర్కారి రాజేందర్, బోజన్న, సల్ల శ్రీనివాస్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## రైతుల డబ్బులు ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

**బస్టాండ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.**

**బస్టాండ్ పరిసర ప్రాంతం వరదకు గురి కాకుండా ప్రణాళికను రూపొందించండి.**

**హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన.**

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన హుస్నాబాద్ బస్ స్టేషన్ ప్రాంతాలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్హుస్నాబాద్ బస్ స్టేషన్ లో భారీ వర్షాలకు నీట్ మునగడంతో శాశ్వత పరిష్కారం చేసేలా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు.బస్ స్టేషన్ వెనుక వైపు ఉన్న డ్రైనేజీ లోకి బస్ స్టాండ్ వరద నీరు పోయేలా లింక్ కాలువ ఏర్పాటు చేయాలని సూచించారు.బస్ స్టేషన్ లో భవిష్యత్ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ సందర్శించారుధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ధాన్యం లోడ్ అయిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఇటీవల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేశామని వారి ఖాతాలో డబ్బులు కూడా జమ అయ్యాయని వెల్లడించారు..కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**సంఘం డివిజన్ సెక్రటరీగా కొండేటి అశోక్, అధ్యక్షులుగా కొండల్ నాయక్**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అవిశ్రాంత కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎస్టీ, ఎస్సీ యూనియన్ నల్గొండ సర్కిల్ అధ్యక్ష, కార్యదర్శులు జైపాల్, చిట్యాల రాజులు కోరారు. శనివారం మిర్యాలగూడ డివిజన్ సర్వసభ్య సమావేశం జరిగింది. సంఘం పనితీరు, ముగిసిన పాలక వర్గం, కొత్త కార్యవర్గం ఎంపిక, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సంఘం మిర్యాలగూడ డివిజన్ కు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘం డివిజన్ అధ్యక్షులుగా కొండల్ నాయక్, సెక్రటరీగా కొండేటి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎ.బిక్షం, వైస్ ప్రెసిడెంట్ గా ఎం.కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎ.జనార్ధన్, డివిజన్ ఆర్గనైజర్ గా రవి నాయక్, డివిజన్ ట్రెజరర్ గా ఎం.ఆంజనేయులు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ రవి కుమార్, ఏఈ అమర్ సింగ్ సంఘ సభ్యులు హాజరయ్యారు.సంఘం పనితీరు మెరుగు పర్చుతా కొండేటి అశోక్ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ సంఘం పనితీరును మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎస్టీ, ఎస్సీ యూనియన్ మిర్యాలగూడ డివిజన్ సెక్రటరీ కొండేటి అశోక్ అన్నారు. తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా పనిచేసి వన్నె తెస్తానన్నారు.

## అన్నదానం... మహాదానం

**అంబరాన్నంటిన పెదపూడి రాజేష్ పుట్టినరోజు వేడుకలు**



**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి :**

ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు మియాపూర్ 108 డివిజన్ ప్రగతి ఎంక్లేవ్ కు చెందిన పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డిఎస్ఆర్ కె ప్రసాద్ రాజేష్ ను కలిసి హృదయపూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పెదపూడి రాజేష్ మియాపూర్ బొల్లారం చౌరస్తాలో అన్నదాన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డిఎస్ఆర్ కె ప్రసాద్, ప్రసాద్ టీం పాల్గొన్నారు. మియాపూర్ 108 డివిజన్ నుండి డిఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, ఎంఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, మధు సుధన్ రెడ్డి, తులసి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, పవన్, బాలు, అభిజిత్, రాము, లక్ష్మణ్, నరేష్ (నాని) లు పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సాంప్రదాయ శాలువాతో పెదపూడి రాజేష్ ను సత్కరించడం జరిగింది.



## గాంధీ ఆశయ సాధనకు
# యువత నడుంబిగించాలి

**ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి**

**స్వదేశీ వస్తు వినియోగం తోటే దేశ అభివృద్ధి**

**తుమ్మల యుగేందర్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**





ఖమ్మం నగరం భక్త రామదాస్ కళాక్షేత్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతరం 150 ఏండ్లు కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మల యుగేందర్ పాల్గొన్నారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షుడు సంజయ్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ 1156 విగ్రహాల ప్రదర్శన మరియు 156 చరకాల ప్రదర్శన నిర్వహించి ఖమ్మం జిల్లా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలను సత్కరించారు. అలాగే భారతదేశ స్వతంత్రం మరియు వందేమాతర గీతం విశిష్టతను తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు రామసయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ నేటి యువకులే రేపటి పౌరులు భారతదేశానికి అతి శక్తివంతమైన యువశక్తి ఉందని అన్నారు. యువత సరైన మార్గంలో మహాత్మా గాంధీ సూచించిన విధంగా సత్యం న్యాయం ధర్మం పాటిస్తూ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దేశ అభివృద్ధికి దోహదపడాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ తన అభిప్రాయంలో ఈ దేశం నుండి బ్రిటిష్ వాళ్ళని పారితోలితే మనకు స్వతంత్రం వచ్చినట్టు కాదు వారు మనకి అలవర్చినటువంటి బ్రిటిష్ సంస్కృతిని ప్రారంభోలినాడే అసలైన భారత దేశ స్వతంత్రం వచ్చిందని తెలిపినట్టుగానే నేడు మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తు వినియోగించాలని పిలుపునిచ్చారు.అలాగే దేశ యువత నేడు పాశ్చాత్య కల్చర్ లో మగ్గుతూ మత్తుకు బానిస అవుతుందని అటువంటి చెడు అలవాట్లకి దూరంగా ఉంటూ దేశ అభివృద్ధికి సంస్కృతి సంప్రదాయాలకు పీఠం వేయాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకురాలు విజయబాయి మహిళా సభ్యురాలు శ్రీ లక్ష్మీ గాంధీ సంస్థల చైర్మన్ దున్న రాజేందర్ రెడ్డి వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కన్వీనర్ గాంధారి ప్రభాకర్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మెరుగు మధు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్ వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ అప్సర్ స్టేట్ సెక్రటరీ మదన్మోహన్ ప్రచారం కమిటీ చైర్మన్ మాజిద్ ఖాన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవళిక ఉపాధ్యక్షులు వెరమా రెడ్డి సంతోష్ రెడ్డి అడ్వైజర్ దయాకర్ రెడ్డి అనిపర్తి శ్రీకాంత్ రాజ్ కుమార్ షేక్ ఖలీల్ మోత్కూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాలు తొలగించాకే కొనుగోలు చేయాలి

**క్లీనర్లతో శుభ్రం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబి**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**



వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే, క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు రైతుల ధాన్యం రిజిస్ట్రేషన్లకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తెచ్చినట్లుగా రిజిస్టర్లలో నమోదు చేయాలని, తేమ శాతాన్ని కూడా ప్రతిరోజు చెక్ చేసి రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే, క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లుకు తరలించాలని సూచించారు. రైస్ మిల్లుకు తరలించిన అనంతరం అక్కడ వేగంగా అన్లోడ్ చేసి ట్రక్ షీట్లు తెప్పించుకొని రైతులకు వేగంగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. పాక్స్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కూడా అక్కడికే వచ్చి ధాన్యం కొనుగోలు నిర్వహిస్తుండడంతో ఇబ్బందికరంగా ఉందని ఐకెపి నిర్వాహకులు సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహ సిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఉత్కంఠ భరితంగా పెన్షనర్ల సంఘం

**నూతన కార్యవర్గం కొలువు దీరనున్న**

**ఖమ్మం జిల్లా పెన్షనర్ల సంఘం**




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా శుక్రవారం రాత్రి ప్రజాస్వామిక పద్ధతిలో బ్యాలెట్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారిగా మైస నాగయ్య పరిశీలకులుగా ప్రహ్లాద రావు వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులుగా మేదరమెట్ల సుబ్బయ్య ప్రధాన కార్యదర్శిగా తాళ్లూరి వేణు ఆర్థిక కార్యదర్శిగా రాయల వెంకటనారాయణతో పాటు జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా వి చెంచిరెడ్డి ఉపాధ్యక్షులుగా సాధినేని పూర్ణచంద్రరావు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి కార్యదర్శిగా టీ జనార్దన్ రావు ఎస్ లక్ష్మీపతిరావు జాయింట్ సెక్రటరీగా ఖాజా మొయినుద్దీన్ పి జానయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి ఉపేందర్ రావ్ రఘుపతి రెడ్డి ఎస్ సుగుణ రాజేంద్రన్ ప్రచార కార్యదర్శిగా బి కృష్ణారెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ గా సి బాబురావు కె రామ్మోహన్రావు వద్ద శ్రీనివాసరావు. అనంతరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరి వేణు మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షనర్లకు ఇచ్చిన హామీ మేరకు రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని పెన్షనర్ల ఆరోగ్య కార్డులను అన్ని ఆసుపత్రులలో అమలయ్యే విధంగా ఒప్పందం మేరకు ఈ నెల 30లోగా ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ని కరువు భత్యం పిఆర్ సి ప్రయోజనాలు తదితర దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు వెంటనే ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల సంఘంతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా సంఘ కార్యవర్గ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి తల్లాడ పెనుబల్లి వైరా ఏన్కూర్ మధిర ఎర్రుపాలెం నేలకొండపల్లి కూసుమంచి ఖమ్మం నగరంలోని నాలుగు శాఖల బాధ్యులు ఈ ఎన్నికలలో పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

**కాప్రా డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడుగా బైరీ నవీన్ గౌడ్**

**ఉప్పల్, అక్షిత ప్రతినిధి :**



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాప్రా డివిజన్ కార్యకర్తలు, నాయకుల అందరి అభిప్రాయం మేరకు కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుగా బైరీ నవీన్ గౌడ్ ని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కాప్రా డివిజన్ అధ్యక్షుడుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది.అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువ నాయకులు బైరీ నవీన్ గౌడ్ ను అభినందిస్తూ ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ నుండీ ప్రారంభమైన రాజకీయ ప్రస్థానం బిఎల్ఆర్ ట్రస్ట్ ఇంచార్జీగా సేవలను అందిస్తూ ఎల్లారెడ్డిగూడ గ్రామ సేవా సంఘం అధ్యక్షులు గా విశిష్టమైన సేవలను అందించి, రాజకీయ రంగంలో అనుభవం ఉన్న కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి నవీన్ గౌడ్ అని బిఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షులుగా పార్టీ బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన అశాభావం ను వ్యక్తం చేస్తూ నవీన్ గౌడ్ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బైరీ నవీన్ గౌడ్ మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తనపై నమ్మకం ఉంచి కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడుగా నియమించిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కార్యకర్తలను సమన్వయ పరచుకుంటూ పార్టీని బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

**టీజిఈ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

గ్రంథాలయాల ఆధునిక దేవాలయాలని పుస్తక పఠనంతో జ్ఞానభివృద్ధి సాధ్యమని తెలంగాణ ఉద్యోగుల సంఘం జేఏసీ ఏలూరు శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన బాండగారాలని నిరుద్యోగులు ఎంతోమంది గ్రంథాలయంలో చదువు కొని ఉద్యోగాలు సాధించారని అన్నారు. గ్రంధాలయ వారోత్సవాలు సందర్భంగా రెండో రోజు పుస్తక ప్రదర్శన ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర కమిటీ కార్యదర్శి జైపాల్ జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెవిఎస్ఎల్ ఎన్ రాజు సెక్రటరీ ఇమామ్ గ్రంథాలయ ఉద్యోగులు జె భాస్కరరావు లలిత కుమారి సిహెచ్ శ్రీనివాస్ భూక్యా బాబు కే రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## "అక్షిత న్యూస్" కథనానికి స్పందన




**ఆత్మకూర్(ఎం), అక్షిత న్యూస్:**

గత కొన్ని రోజుల కిందట సిసి రోడ్డు వేశారు మట్టి పోయడం మరిచారు అనే శీర్షికతో వార్తా కథనం ప్రచురితమైంది. దీనితో అధికారులు స్పందించి ఆత్మకూరు ప్రధాన రహదారి నుండి ఆత్మకూరు గ్రామంలోకి వెళ్లే సిసి రోడ్డుకు ఇరువైపులా మట్టి ఉపయోగించడం జరిగింది. సిసి రోడ్డు వేసిన పక్కన మట్టి లేకపోవడంతో ఆత్మకూరు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అక్షిత న్యూస్ ఎఫెక్ట్ తో అధికారులు స్పందించి మట్టి పోయించినందుకు అక్షిత న్యూస్ విలేఖరికి కృతజ్ఞతలు తెలియజేశారు.


## అక్రమ పార్కింగ్ గుడిసెలను తొలగింపు

**పోలీసులు, మున్సిపల్ అధికారుల కొరడా**



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ మున్సిపల్ బౌరంపేట పరిధిలో గల గాయత్రి గార్డెన్ నందు అనుమతులు లేకుండా ఇల్లీగల్ గా చేస్తున్నటువంటి బస్సు పార్కింగ్, గుడిసెలను, హైకోర్టు ఆదేశాల ప్రకారం మున్సిపల్, పోలీసు శాఖ సంయుక్తంగా తొలగించారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్, వెంకటేశ్వర్ నాయక్, దుండిగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్, ఎస్సై రామ్మోహన్ రెడ్డి , రెవెన్యూ ఆఫీసర్ నగేష్ బాబు, మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# త్రిశూలంతో మహేశ్ బాబు స్వారీ..

### గూస్‌బంప్స్ తెప్పిస్తున్న వారణాసి టైటిల్ గ్లింప్స్

తెలుగుతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29. శనివారం రామోజీఫిలిం సిటీలో ఏర్పాటు చేసిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో టైటిల్ లాంచ్ చేశారు. ఈ చిత్రానికి అంతా అనుకున్నట్టుగా వారణాసి టైటిల్‌ను ఫైనల్ చేశారు. ఈ చిత్రానికి ముందుగా వచ్చిన కథనాల ప్రకారం వారణాసి టైటిల్‌ను ఫిక్స్ చేశారు. మహేశ్ బాబు త్రిశూలాన్ని చేతపట్టుకుని ఎద్దు (నంది)పై స్వారీ చేస్తున్న విజువల్స్‌తో వారణాసి టైటిల్‌ను అనౌన్స్ చేసింది జక్కన్న టీం. ఎంతో ప్రఖ్యాతి గాంచిన ఆధ్యాత్మిక ప్రదేశం వారణాసినే టైటిల్‌గా పెట్టి సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాడు ఎస్ఎస్ రాజమౌళి. బాక్సాఫీస్‌పై దండయాత్ర చేయడం గ్యారంటీ అని మహేశ్ బాబు గ్రాండ్ ఎంట్రీ చెప్పకనే చెబుతోంది.

ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్



ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు.లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది. ప్రేమ్ రక్షిత్ కి వీళ్ళ నుంచి స్ఫూర్తి తీసుకుని ఉండొచ్చు.జనవరిలో రాజా సాబ్ విడుదల కాగానే ప్రభాస్ స్పిరిట్ లో బిజీ అయిపోతాడు. ఆ తర్వాత ఫౌజీ వేసవి లేదా దసరా పండక్కు ఉంటుంది. అటుపై కల్కి 2, సలార్ 2 శౌర్యంగపర్వం లైన్ లో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రశాంత్ వర్మతో చేయాల్సిన సినిమా ఇంకా ఫైనల్ కావాలి. టాలీవుడ్ టాప్ స్టార్లలో ఎవరూ ఇన్నేసి సినిమాలతో బిజీగా లేరన్నది వాస్తవం. ఈ కాంబోకి పునాది రాజా సాబ్ షూటింగ్ లో పడిందట. గ్యాప్ లో ప్రేమ్ రక్షిత్ ఇచ్చిన నెరేషన్ ప్రభాస్ కి విపరీతంగా నచ్చేయడంతో ఎస్ చెప్పాడట. అభిమానులు మాత్రం టెన్షన్ పడుతున్నారు. ఈ టైంలో కొత్త దర్శకుడితో అంటే రిస్క్ అని వాళ్ళ ఫీలింగ్. హీరోనా కాదానేది తేలాల్సి ఉంది.



# బలవంతంగా సీన్స్ చేయించారు

టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. 'అర్జున్ రెడ్డి' హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు.షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి . 2013లో వచ్చిన 'మధురం' షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు 'కుందనపు బొమ్మ' అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది 'కేటుగాడు' చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాల్లో కూడా నటించింది. 2020లో సుహాస్ సరసన 'కలర్ ఫోటో' సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సమ్మతమే, గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్, డాకు మహరాజ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించింది.తాజాగా 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఓ సినిమా షూటింగ్ సందర్భంగా ఇంటిమేట్ సీన్స్ చేయాలని తనను ఎలా బలవంతం చేశారో చెప్పుకొచ్చింది.

"నాకు కథ చెప్పినప్పుడు ఎక్కడా రొమాన్స్ సీన్స్ గురించి చెప్పలేదు. అది నాకు రెండో సినిమా మాత్రమే. కథ నచ్చి ఓకే చేశా. కానీ షూటింగ్‌కి వెళ్లాక కిస్ సీన్ చేయాలని చెప్పడంతో షాకయ్యా. ఆ టైమ్‌లో అర్జున్ రెడ్డి బ్లాక్‌బస్టర్ అవడంతో మా టీమ్‌కి కూడా అలాంటి సీన్స్ పెడితే మూవీకి హైప్ వస్తుందని అనిపించింది. 'ఇది ట్రెండ్ ఇలా చేస్తే సినిమా బాగా వర్కౌట్ అవుతుంది' అంటూ నన్ను ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. చెప్పినట్లు చేయకపోతే కొత్త అమ్మాయి మాట వినడం లేదన్న ప్రచారం జరిగి కెరీర్‌కి ఇబ్బంద కలుగుతుందని భయపెట్టారు. ఆ సమయంలో ఎంతో మానసిక ఒత్తిడి అనుభవించా. సినిమా ఇండస్ట్రీలోకి అప్పుడే కొత్తగా రావడంతో నా పేరు చెడిపోతుందేమోననిచాలా టెన్షన్ పడ్డా".అయితే కెరీర్ గురించి ఆలోచించుకుని నేను ఆ సీన్ చేయాలా? వద్దా? అన్న సందిగ్ధంలో ఉండగా ఆ హీరో నా కంఫర్ట్‌ని ఆలోచించుకుని తానే ఆ సీన చేయనని చెప్పేశాడు. అసలు తాను అలా చెబుతాడని నేను అనుకోలేదు. అతడి మాటతో నేను ఊపిరి పీల్చుకున్నాను. హీరో ఆ నిర్ణయం తీసుకోకపోతే నేను బలవంతంగా అయినా ఆ సీన్ చేయాల్సి వచ్చేది" అని చాందిని భావోద్వేగంతో చెప్పింది. ఆ అనుభవం తర్వాత తాను ఏ సినిమా చేయడానికైనా ముందు ప్రతి సీన్ గురించి వివరంగా అడుగుతానని, షూటింగ్ సమయంలో సీన్ మార్చి చెబితే నో చెప్పేస్తానని వెల్లడించింది. ప్రేక్షకులు ఎప్పుడూ కంటెంట్‌ని చూస్తారు. కేవలం కిస్ సీన్లు, రొమాన్స్ సీన్లు ఉంటేనే సినిమా హిట్ అవుతుంది అనుకోవడం కరెక్ట్ కాదు' అని చాందిని స్టేట్‌మెంట్ ఇచ్చింది.

# స్కూల్ డ్రెస్‌లో టాలీవుడ్ కమెడియన్స్..

### 'ఫ్లైయింగ్ కలర్స్' గ్రూప్ ఫోటో వైరల్



సినీ పరిశ్రమలో నటీనటుల మధ్య ఉన్న స్నేహబంధాలు ప్రత్యేకమైనవి. కొంతమంది సెలబ్రిటీలు గ్రూపులుగా ఏర్పడి తరచూ కలిసి పార్టీలు, ట్రిప్‌లు అంటూ ఎంజాయ్ చేస్తుంటారు. అలాంటి గ్రూపులలో టాలీవుడ్ కమెడియన్స్ ఏర్పాటు చేసుకున్న 'ఫ్లైయింగ్ కలర్స్' గ్రూప్ ఒకటి. ఈ గ్రూప్‌లోని సభ్యులు ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా రెడీ అయి గ్రూప్ ఫోటోలతో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంటారు. ఈ సారి నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా వీరు చేసిన ఫన్ ఫోటోషూట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది.

ఈ గ్రూప్‌కు చెందిన కమెడియన్స్ అందరూ కలిసి స్కూల్ డ్రెస్ లో చిన్నపిల్లల మాదిరి కనిపించి సందడి చేశారు. వైట్ షర్ట్, టై, నిక్కర్ ధరించి చిన్నపిల్లల్లా రెడీ అయ్యారు. ఈ యూనిఫామ్‌లో అందరు పోజులిస్తూ దిగిన ఫోటోను కమెడియన్ ధనరాజ్ సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది క్షణాల్లో వైరల్ అయింది. ఫోటోలో నవీన్ నేని, ధనరాజ్, సప్తగిరి, నందు, సత్య, వేణు,వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, చిత్రం శ్రీను, సత్యం రాజేష్, రఘు ఉన్నారు. ఈసారి గ్రూప్‌లోని మరో ప్రముఖ నటుడు ప్రవీణ్ మాత్రం కనిపించలేదు. 'ఫ్లైయింగ్ కలర్స్' పేరుతో ఏర్పడిన ఈ గ్రూప్ తరచూ కలిసి పార్టీలు, గెట్–టు గెదర్స్ అంటూ సందడి చేస్తూ ప్రేక్షకులకు తమ ఆఫ్–స్క్రీన్ బాండింగ్ చూపిస్తుంటారు.

సినిమాల్లో అద్భుతమైన కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే వీరు, రియల్ లైఫ్‌లో కూడా ఇలా కలిసి ఫన్ చేస్తూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్‌కు ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నారు. చిల్డ్రన్స్ డే రోజు ఇలా స్కూల్ కిడ్స్‌లా రెడీ కావడం చూసి అభిమానులు ఫోటోలపై ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి, టాలీవుడ్ కమెడియన్స్ స్కూల్ యూనిఫామ్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో టాప్ ట్రెండ్‌గా మారింది.

# ఓటీటీలోకి కిరణ్ అబ్బవరం కే-ర్యాంప్




ఇటీవలే కే-ర్యాంప్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా డైరెక్టర్ జైన్స్ నాని తెరకెక్కించిన ఈ మూవీ అక్టోబర్ 18న థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఈ మూవీ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు కిరణ్ అబ్బవరం. కాగా థియేటర్లలో మిస్సయిన వారి కోసం ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం ఇక డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ వచ్చేసింది. కే ర్యాంప్ ప్రస్తుతం పాపులర్ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫాం ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది. మరి ఈ చిత్రం ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటునేది చూడాలి. కే ర్యాంప్‌లో యుక్తి తరేజా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా..సాయికుమార్, నరేశ్ వి.కె., కామ్నా జెఠ్మలానీ, వెన్నెల కిశోర్ కీలక పాత్రల్లో నటించారు. కే-ర్యాంప్ సినిమాను హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్స్‌పై రాజేశ్ దండా, శివ బొమ్మక్కు నిర్మించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# పెండ్లిపాకల పనుల పునరుద్ధరణ

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**కొండమల్లేపల్లి, అక్షిత న్యూస్ :**

గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (చెరువు) కింద దెబ్బతిన్న పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె ఇంజనీరింగ్, రెవిన్యూ అధికారులతో కలిసి కొండమల్లేపల్లి మండలం, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పాత చెరువు) ను పరిశీలించారు. ఒకటవ వీయర్ నుండి 5 వ వీయర్ వరకు కాలినడకన పర్యటిస్తూ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద వర్షాలకు తెగిపోయిన కాలువలు, దెబ్బ తిన్న రహదారి,బాట, కట్ట పరిస్థితిని పరిశీలించారు.భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండి పేర్వాల రిజర్వాయర్ నిండి పొంగి ప్రవహించి ప్రమాద స్థాయికి చేరుకోగా దానికి అనుకొని ఉన్న రెండు తాండాలు హీర్యా తండా, సింగ్యా తండా ప్రజలను ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించిన విషయం తెలిసిందే. పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద దెబ్బ తిన్న పనుల పునరుద్ధరణకు జిల్లా యంత్రాంగం ఎఫ్ డిఆర్ కింద ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అయితే భారీ వర్షానికి తెగిపోయిన, దెబ్బ తిన్న కాలువలు,కట్టతో పాటు,కట్టమీద నుండి హీర్యా తండా, సింగ్యా తండా,అలాగే మరో రెండు తాండాలైన గుడి తండా, కారోబార్ తాండలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ స్థిరీకరణ,సామర్థ్యం , ఎత్తు పెంచితే మునకకు గురయ్యే విస్తీర్ణం,గ్రామాలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల రిజర్వాయర్ కింద దెబ్బతిన్న కాలువలు, కట్ట,రహదారి పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే పెండ్లి పాకాల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు.కాగా ప్రస్తుత పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పాత) నీటి నిలువ సామర్థ్యం 251.5 ఎఫ్ఆర్ఎల్ ఉండగా,హీర్య తండా, గుడి తండా, పత్యా తండాలు పూర్తి రిజర్వాయర్ సామర్థ్యానికి బయట ఉన్నప్పటికీ ప్రస్తుత కట్ట సామర్థ్యాన్ని పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచితే ఇవన్నీ మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం పెండ్లిపాకల రిజర్వాయర్( చెరువు)సామర్థ్యం 0.54 టీఎంసీల మేర ఉండగా, దీనిని 2.2 టీఎంసీలకు పెంచినట్లయితే ఈ నాలుగు తండాలు మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తు పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచేందుకుగాను, 1204 కోట్ల రూపాయలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా 2771 ఎకరాలు భూసేకరణ అవసరం కాగా, ఇప్పటివరకు 1917 ఎకరాలు పూర్తి చేయడం జరిగింది. 854 ఎకరాలకు అవార్డు పాస్ అయినప్పటికీ చెల్లింపులు చేయవలసి ఉంది.ఈ రిజర్వాయర్ పూర్తయితే గ్రావిటీ ద్వారా నల్గొండ జిల్లాలోని ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డిఓ రమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ భద్రు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ, నాయక్ ,డి ఈ రాములు, ఏఈఈ భాస్కర్ రావు, శ్రవణ్, సతీష్, తదితరులు ఉన్నారు.

# చెరువుల ప్రాముఖ్యతను గుర్తించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలోని చెరువులు, కుంటల ప్రాముఖ్యతను గుర్తించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సాగునీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో తడి నేలలు వెట్ ల్యాండ్స్ ను గుర్తించి వాటి పరిరక్షణకు త్వరగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం కోసం బుధవారం నాటికి నివేదికను సాగునీటిపారుదల అధికారులు అందజేయాలన్నారు. జియో శాటిలైట్ ఇమేజెస్ ద్వారా జిల్లాలో 267 చెరువులు, కుంటలు గుర్తించబడ్డాయని అన్నారు. జాబితాలో ఉన్న మేరకు 267 చెరువులు, కుంటలను స్థానిక పంచాయతీ కార్యదర్శితో పాటు సాగునీటిపారుదల శాఖ అధికారులు సందర్శించి వివరాల నివేదికను సమర్పించాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో వంద ఎకరాల విస్తీర్ణం కలిగిన జిల్లాలోని 11 చెరువులను సాగునీటి పారుదల శాఖ డీఈ లు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత ఫార్మట్ లో సమగ్ర వివరాలను అందజేయాలన్నారు. చెరువులు, కుంటలు ఉన్న భూములు ఎలాంటివి, నీటి సామర్థ్యం ఎంత, అక్కడి ప్రత్యేకతలు, తదితర అంశాలను తెలియజేస్తూ నివేదికను అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య సర్వే కు సంబంధించిన అంశాల గురించి అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, సాగునీటిపారుదల డిఈ రామ్మోహన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కల్గించొద్దు

**ధాన్యం లారీకి ఎత్తిన తర్వాత రైతుకు సంబంధం ఉండదు**

**మిల్లర్లపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కొనుగోలు కేంద్రాల వద్ద పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి**

**ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**

వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి రైతుల ధాన్యాన్ని లారీల లోకి ఎత్తిన తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఏం సమస్యలున్నా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించి ధాన్యాన్ని తీసుకోవాలని మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని ఆయన అన్నారు.మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ సిద్దయ్య, ఎంపీడీఓ, ఎమ్మార్వో, ఏపీఎం, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరకు పాల్గొన్నారు.

# కమీషనర్ తీరుపై వినూత్న ప్రదర్శన

**కోతుల బొమ్మలకు వినతి**

**అర్హత లేని, అసమర్థ నిజాంపేట్ కమీషనర్ ను బదిలీ చేయాలి**

**నిజాంపేట కార్పొరేషన్‌ను పరిరక్షించాలి**

**నిజాంపేట్ జాయింట్ యాక్షన్ కమిటీ**

**నిజాంపేట్ బిజెపి మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్**





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ తీరును నిరసిస్తూ వినూత్న ప్రదర్శన జరిగింది. శనివారం నిజాంపేట్ బిజెపి మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ బృందం ఆధ్వర్యంలో కోతుల బొమ్మలను పెట్టి నిరసన దీక్ష చేపట్టారు.నిజాంపేట కార్పొరేషన్ ను కమీషనర్ కబంధ హస్తాల నుంచి రక్షించాలని డిమాండ్ చేశారు.నిజాంపేట్ మున్సిపల్ ప్రస్తుత 3 స్థాయి కమీషనర్ మౌళిక వసతుల కల్పనలో విఫలం, అవినీతి అక్రమాలు, బంధు వర్గ ప్రీతి,పారిశుద్ధ్యం డంపింగ్ యార్డ్, సివిల్ వర్క్, టౌన్ ప్లానింగ్, ఆర్థిక నిధుల దుర్వినియోగం, ప్రజలతో సంబంధాలు ఫిర్యాదులపై ఉదాసీనత, పార్కులు, రోడ్ల ఆక్రమణలు వంటి అంశాల్లో విఫలమైన ప్రస్తుత కమీషనర్ సాబీర్ అలీని బదిలీ చేసి గ్రూప్ వన్, ఐఏఎస్ అధికారిని కార్పొరేషన్ కి కమీషనర్ గా నియమించి కార్పొరేషన్ ను కాపాడాలని వినూత్న ప్రదర్శన చేసి కోతులకి నిజాంపేట్ కార్పొరేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం కార్పొరేషన్లకి కమీషనర్ గా నియమించాలంటే కనీస గ్రూప్ వన్ లేక ఐఏఎస్ అధికారులను కమిషనర్ గా నియమించాలన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ కి గతంలో ఐఏఎస్ అధికారి, ముగ్గురు గ్రూప్ అధికారులు, ఇద్దరు గ్రూప్ టు అధికారులు కమిషనర్ గా పనిచేయడం జరిగిందన్నారు. కానీ 2022 తర్వాత కార్పొరేషన్ కు అర్హత లేకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం రామకృష్ణ అనే వెటర్నరీ డాక్టర్ ను కమీషనర్ గా నియమించి కార్పొరేషన్ ను భ్రష్ట్ పట్టించడమే కాకుండా దివాలా తీయడానికి కారణమవ్వడమే కాకుండా కార్పొరేషన్ పరువును మంట కలిపారన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఐఏఎస్ అధికారులు, గ్రూప్ వన్ అధికారిని నియమించకుండా చిన్న మున్సిపాలిటీ కి కమిషనర్ గా పని చేయాల్సిన ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీని కార్పొరేషన్ కు కమీషనర్ గా ఎలా నియమించారో ? కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుత కమీషనర్ వచ్చాక ఉన్న కాస్త నిజాంపేట కార్పొరేషన్ పరువు మంట కలవడమే కాకుండా పరిపాలన గాడిద తప్పడం, అవినీతి అక్రమాలు, కార్పొరేషన్ పూర్తిగా దివాళ తీసి కనీస అవసరాలు కూడా తీర్చలేని కమిషనర్ గా ముద్ర వేసుకోవడం జరిగిందన్నారు.

ఒకవైపు మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ లేకపోవడం, ప్రస్తుత కమిషనర్ ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ, తన వర్గం వారికే కాంట్రాక్టులు, తన వర్గం వారిని ఉద్యోగుల బదిలీలో తెచ్చుకొని ఉన్నతమైన పోస్టులు ఇస్తూ కార్పొరేషన్ లో వర్గ విభజన తీసుకొచ్చాడన్నారు. రెండుసార్లు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు పొందిన కార్పొరేషన్ లో ఎక్కడ చూసినా పరిశుభ్రత లేకుండా అపరిశుభ్రమైన కార్పొరేషన్ ఏర్పడడానికి కారకులుగా ప్రస్తుత కమీషనర్ ను తక్షణమే బదిలీ చేసి, ఐఏఎస్ గ్రూప్1 అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. లేనియెడల అతి త్వరలో కలెక్టర్ /సిడిఎంఏ ఆఫీస్ ముందు కార్పొరేషన్ ప్రజలతో కలిసి కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, డాక్టర్ రాజు, అమలేశ్వరి, మల్యాల రమణి, రామచంద్రనాయక్, మేకల నగేష్, శ్రీనివాస్ గౌడ్, పులి బలరాం, కత్తి భీమరాజు, ఆంజనేయులు, చందు, అరుణ్ రావు, నర్సింగ్, సాయి కృష్ణారెడ్డి, అశోక్ నాయక్, మాధవరావు, శ్రీనివాస్, ఈశ్వర్ రెడ్డి,రాజు, హనుమయ్య, వీహెచ్పీ నేత వెంకటేష్, రామకృష్ణారెడ్డి, నరేష్ గుప్తా, లానా, నరోతం రెడ్డి, పాండు, బృందావన్ కాలనీ చంద్రశేఖర్, సాయి కృష్ణ కాలనీ సురేష్, వినోద్ నాయక్, శ్రీధర్ వారి మిత్రమండలి వివిధ కాలనీలా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల సవరప్ప మరణంపై పునః విచారణ జరపాలి

**చట్ట పరమైన చర్యలు తీసుకుని వారి కుటుంబానికి న్యాయం చేయాలి**

**ఎస్పిని కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు**



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :**

నారాయణపేట జిల్లా నవంబర్ 15:నారాయణపేట పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ మారుతి తండ్రి భక్తుల సవరప్ప మృతిపై సమగ్ర పునః విచారణ జరిపి ఆకుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్,పట్టణ అధ్యకుడు మిర్చి వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మెన్ కోణంగేరి హనుమంతు,మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్, గోపాల్ శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ ను కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

చాలా రోజులు నుండి మేము గమనిస్తూనే ఉన్నామనీ.ఈ విషయం లో పోలీసులు తమ విధులు సక్రమంగా నిర్వహిస్తా రని ఓపికతో ఉన్నామని అన్నారు. బత్తుల సవరప్పను కిడ్నాప్ చేసి ఉద్దేశపూర్వకంగా శాస్త్ర చికిత్స పేరుతో ప్రమాదం జరిపి వారి మరణానికి కారకులైనారు.ఇప్పటి వరకు సవరప్ప మరణం పై ఉన్న సందేహాల విషయం లో మహిళ కమిషన్ ఆదేశాల మేరకు చెపట్టిన పునః విచారణలో తేలిన విషయాలు చూసి ఖంగు తిన్నామనీ తెలిపారు.నాటి దొరల పాలనలో పోలీసులు,పోలిస్ వ్యవస్థ ఏ విధంగా నడుచుకు న్నారొ అర్థం అవుతుందన్నారు.నాటి పోలీస్ అధికారి బి.మారుతి, వారి కుటుంబ సభ్యుల పిర్యాదు లపై విచారణ చేయలేదు.చర్యలు చేపట్టలేదనీ,విచారణ చేయకుండా కుండా తమ విధులు నిర్లక్ష్యం వహించి మొదటి తప్పు చేశారన్నారు. విచారణ చేయకుండా జరిగిన నిజాన్ని దాచి తప్పుడు సమాచారంతో అసంపూర్తి సమాచారం తో చార్జీ షీట్ వేసి పోలీసులు రెండవ తప్పు చేశారన్నారు.తమ తప్పులు బయటకు రాకుండా కప్పి పుచ్చుకొవ దానికి జరిగిన సంఘటన దాచి తప్పుడు సమాచారంతో.. కిడ్నాప్ చేసినట్టు కాని,ఉద్దేశపూర్వ కంగా ప్రమాదం గురి చేసి నట్టు కాని,శాస్త్ర చికిత్స కారణం చేత కీ.శే.బత్తుల సవరప్ప తేది 12-2-2021 శుక్రవారం చనిపోతే, తేది : ఆదివారం 14-2-2021 నారాయణపేట కు శవాన్ని తేవడం. బౌన్సర్ల అండతో పోలీస్ సహకారంతో హడవిడిగా తక్కువ సమయంలో అంత్యక్రియలు జరపడం, శవానికి పోస్ట్ మార్టం జరిగితే దాచి పెట్టి ఉంచడం ,క్యాన్సర్ లేకుంటే క్యాన్సర్ ఉందని ప్రచారం చేయడం, గుండె పోటుతో చనిపోయారు అని అబద్ధం ప్రచారం చేయడంవిడ్డూరంగా ఉందని అన్నారు.ఆసుపత్రి లో అన్ ఫిట్ వయో వృద్ధునికి అవసరం లేకున్నా బలవంతంగా చికిత్స చేయడం,భారతీయ వైద్య చట్టం నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి వైద్యులు శాస్త్ర చికిత్స చేయడం జరిగితే దాచడం, కిడ్నాప్ లో పాల్గొన్నవారి పేర్లు, కిడ్నాప్ కు సహకరించిన వారి పేర్లు నమోదు చేయకుండా అసంపూర్తి,తప్పుడు సమాచారంతో చార్జ్ షీటు వేశారనీ తెలిపారు..ఆ రోజు ఎవ్వరు ఒత్తిడి వల్లనో,ఏ ప్రలొబాలకు లోంగి తమ విధులపై నాటి పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహించారు.ఆ రోజు పోలీస్ అధికారులు చట్టం ప్రకారం నియమ నిబంధనల ప్రకారం విదులు నిర్వహించి ఉంటే భక్తుల సవరప్ప కిడ్నాప్ నుండి, ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి నుండి ప్రాణాలతో బయటపడి ఉండే వారనీ అన్నారు.కానీసం తెచ్చిన శవానికి పంచనామా,విచారణ చేయకపోవడం, పోలిసులు చేపట్టిన రి ఇన్వెస్టిగేషన్ లొ బయట పడిందనీ అన్నారు. పోలీస్ అధికారులు నాడు చేసిన తప్పులను మళ్ళీ జరిగితే ఉపేక్షించేది లేదనీ స్పష్టం చేశారు.ముదిరాజ్ కుటుంబ సభ్యులకు ఎవరికైనా ఏ ప్రభుత్వ శాఖలో అయిన ఏ ప్రభుత్వ కార్యాలయం లొ అయిన ఏ అధికారులు నైనా మన హక్కులను అడ్డుపడితే చట్ట ప్రకారం మన హక్కులను మనం వినియోగించు కుందామనీ అన్నారు. ముదిరాజ్ సోదరులకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరికైన ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకొనిరావాలని సూచించారు.ముదిరాజ్ పెద్దల మందరం కలిసి పరిష్కారం కోసం కృషి చేస్తాన్నారు.గతంలో మాదిరి దొరల ప్రభుత్వం లో జరిగినట్టు కాకుండా మన నారాయణపేట జిల్లా వాసి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉంది.కీ.శే.బత్తుల సవరప్ప మరణం పై పున విచారణ క్షుణంగా పూర్తి చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే డిజిపి వరకు సమస్యను తీసుకెళతామని స్పష్టం చేశారు. ఎస్పి స్పందిస్తూ తప్పక విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# వృద్ధులను గౌరవించటం మనందరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

వృద్ధులను గౌరవించటంలో మనందరం బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వృద్ధుల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై నిర్వహించిన 'అవగాహన ర్యాలీ' ని కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించి ప్రసంగించారు. వృద్ధుల పట్ల గౌరవంగా, దయతో వ్యవహరించాలని, వారి అవసరాలను అర్థం చేసుకోవాలని, వారి మానసిక స్థితిని గ్రహించి మసలుకోవాలన్నారు.







అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద వృద్ధుల పట్ల వ్యవహరించాల్సిన ప్రవర్తనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర, జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం,అదనపు ఎస్పీ రత్నం, జడ్పిసిఈఓ వెంకట రెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్, డిఎంహెచ్ఓ కృష్ణ, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, రాజసింహుడు, కోటిరెడ్డి, నాగేంద్రస్వామి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం

**అంగరంగ వైభవంగా అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ, వరుణ్ కుమార్ ల వివాహం**

**ఆశీర్వదించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, నాయకులు, పాత్రికేయులు**





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

డైమండ్ శ్రీనివాస్ ఇంట పెళ్లి సందడి అంగరంగ వైభవంగా జరిగింది. మిర్యాలగూడ పట్టణం నందిపహాడ్ లోని టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన మిర్యాలగూడకు చెందిన హెూటల్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, లయన్స్ క్లబ్, డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్, గీత డైమండ్ కూతురు అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి, న్యాయవాది మాశెట్టి దివ్యశ్రీ, వరుణ్ కుమార్ ల వివాహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రేపాల అంతయ్య, రాయిని శ్రీనివాస్, గుడిపాటి నవీన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి రాంబో, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లయన్ కోల సైదులు ముదిరాజ్, లయన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ కేఎన్ ప్రసాద్, ముక్కపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్లు శ్రీనివాస్ రాజు, జాడి రాజు, కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు పాతూరి శరత్, సిద్దునాయక్, బిజెపి నాయకులు సాధినేని శ్రీనివాసరావు, బంటు సైదులు ముదిరాజ్, దొండపాటి వెంకట్ రెడ్డి, వనం మదన్ మోహన్, సత్యప్రసాద్, రేపాల పురుషోత్తంరెడ్డి, చిలుకూరి శ్యామ్, గూడూరు శ్రీనివాసరావు, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్నెకంటి బ్రహ్మం బాబు, లయన్స్ క్లబ్ డిస్టిక్ మాజీ గవర్నర్ తీగల మోహన్ రావు, వేణుగోపాల్, శేఖర్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నాయుడు, కూటాల రాంబాబు, సామా శ్రీనివాస్, యనగండ్ల లింగయ్య, మాలోతు దశరథ్ నాయక్, చాపల శ్రీనివాస్, వాసవి వనిత క్లబ్ ఉప్పల సవిత ఉప్పల శ్రీనివాస్, విద్యా సంస్థల అధ్యక్షులు, కరస్పాండెంట్లు వంగాల నిరంజన్ రెడ్డి, కందాల శ్రీనివాస చారి, వరప్రసాద్, ఓరుగంటి శ్యాంసుందర్, మహమ్మద్ ఖాన్, వెంకట్, సలీం, అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక చైర్మన్ దాస్ మాతంగి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఖాజా హమీదుద్దీన్, అస్లాం, రంగా శ్రీనివాస్, నరేందర్ రెడ్డి,

నాజీమ్, అయుబ్, మట్టయ్య, నాగచారి, మంద సైదులు, గుండా మహేశ్, ఎలుగుబల్లి మనోజ్, నాగరాజు, అరుణ్ కుమార్, నాగేందర్, ప్రసాద్, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సేవ సంస్థల నిర్వాహకులు, లయన్స్ క్లబ్ సీనియర్లు మాశెట్టి అశోక్, మాశెట్టి రమేష్ వధూవరులను ఆశీర్వదించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073